# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 42 | మంగళవారం, 29 అక్టోబర్ 2024 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## నగరంలో ర్యాలీలు, ధర్నాలు నిషేధం

నెల రోజుల పాటు ఆంక్షలు

సిటీ కమిషనర్ సీవీ ఆనంద్

02



## పత్తిరేటు తగ్గించడంపై అన్నదాతలు ఆగ్రహం

ఎనుమాముల మార్కెట్‌లో పత్తి రైతుల ఆందోళన

తేమ శాతం పేరుతో అమాంతం రేటు తగ్గిస్తున్నారని ఆరోపణ

అధికారులు, వ్యాపారులు కుమ్మక్కయ్యారని ఫైర్

02



**అంచనాల పెంపును కేసీఆరే ఆమోదించారు : మాజీ ఈఎన్సీ**

# కమిషన్ చేతిలో కాళేశ్వరం ఎవిడెన్స్!

కాళేశ్వరం డీపీఆర్ ఫైనల్ చేసింది ఆయనే

బ్యారేజీల్లో నీళ్లు నింపాలన్నదీ కేసీఆరే

ఇంజనీర్ల పనులూ ఆయనే చేశారు

పలు కీలక రికార్డులిచ్చిన మాజీ ఈఎన్సీ

3 రోజుల పాటు క్రాస్ ఎగ్జామినేషన్ ప్రాసెస్

జస్టిస్ ఘోష్ ఎదుట హాజరైన నల్లా వెంకటేశ్వర్లు

డాక్యుమెంట్లు, నిర్ణయాల మినిట్స్ కాపీల అందజేత

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన ఎవిడెన్స్, ఇతర డాక్యుమెంట్లనీ జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలోని ఎంక్వయిరీ కమిషన్‌కు చేరాయి. వ్యాప్కోస్ రూపొందించిన డీపీఆర్‌లో తొలుత లెక్కలేసుకున్న అంచనా వ్యయాన్ని ఆ తర్వాత కొన్ని సవరణలతో పెంచడానికి అప్పటి సీఎం హోదాలో కేసీఆర్ ఆమోదం తెలిపారని రిటైర్డ్ ఈఎన్‌సీ (రామగుండం) నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. క్రాస్ ఎగ్జామినేషన్ ప్రాసెస్‌లో భాగంగా మూడు రోజుల పాటు 277 ప్రశ్నలకు ఆయన నుంచి జస్టిస్ ఘోష్ సమాధానాలు రాబట్టారు. అంచనా వ్యయం పెంచాలనే నిర్ణయంతో పాటు మూడు బ్యారేజీల డిజైన్లు, డ్రాయింగ్‌లను ఖరారు చేయడానికి కూడా కేసీఆర్ ఆమోదం

మిగతా 2లో..

## బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. రేవంత్ చేయించిన హత్య

హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పారు

పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని ఇల్లు కూలగొడుతారా?


ఈ రాష్ట్రంలో పేద వాళ్లకు మాత్రమే చట్టాలున్నాయా?

రేవంత్ రెడ్డి తన అన్న ఇంటికి నోటీసులే ఇచ్చారు

పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బుచ్చమ్మ కుటుంబానికి పరామర్శ




**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. హైడ్రా అనే అరాచక సంస్థతో సీఎం రేవంత్ రెడ్డి చేయించిన హత్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుచ్చమ్మ కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

మిగతా 2లో..



## అర్జున్ అద్భుతం...

### తెలంగాణ గ్రాండ్ మాస్టర్‌కు సీఎం రేవంత్ అభినందన

'లైవ్ చెస్ రేటింగ్స్'లో 2800 పాయింట్ల మార్కు'ను దాటేసిన అర్జున్ ఎరిగైసి

యూరోపియన్ చెస్ క్లబ్ కప్ టోర్నీలో అద్భుత ప్రదర్శన

02

## రెండ్రోజులు టైమ్ ఇవ్వండి

**పోలీసులకు హైకోర్టు సూచన**

ఫాంహౌస్ పార్టీ వ్యవహారంలో కేటీఆర్ బావమరి పాకాల రాజుకు నోటీసులు

ఓరియన్ విల్లాస్‌లోని నెంబర్ 40 విల్లాకు అతికించిన పోలీసులు


నోటీసులపై హైకోర్టును ఆశ్రయించిన పాకాల రాజు

విచారణ చేపట్టిన న్యాయస్థానం

నిబంధనల ప్రకారమే ముందుకువెళ్లాలని సూచన

02







02

## 2026లో గగన్ యాన్

ప్రకటించిన ఇస్రో చైర్మన్ సోమనాథ్



రాష్ట్రంలో ఆర్ఎస్ బ్రదర్స్

## సర్కార్

రేవంత్‌రెడ్డి తానా అంటే.. బండి సంజయ్ తందానా అంటుండు

జన్వాడ ఫాంహౌస్‌పై పోలీసుల దాడి ప్రభుత్వ కుట్ర

కేటీఆర్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తున్నరు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

02

## వడోదరలో సి-295 ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రం

ప్రారంభించిన మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో

రతన్ టాటా ఎక్కడున్న సంతోషిస్తారు

సరికొత్త మార్గంలో భారత్‌స్పెయిన్ భాగస్వామ్యం: మోదీ



02



## సీఎం సెక్యూరిటీలో భారీ మార్పులు

ఇప్పటి వరకు ఇంటి వద్ద బెటాలియన్ పోలీసుల బందోబస్తు

వారిని విధుల నుంచి తప్పించిన సెక్యూరిటీ వింగ్

కొత్తగా ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రత

బెటాలియన్ పోలీసుల ఆందోళన నేపథ్యంలో మార్పులు

02



02

## మోమోస్ తిని మహిళ మృతి

వాంతులు, విరేచనాలతో దాదాపు 60 మందికి అస్వస్థత

వీరిలో కొందరి పరిస్థితి విషమం

బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో ఘటన

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మోమోస్ తయారు చేసిన సంస్థ సీజ్

# నగరంలో ర్యాలీలు, ధర్నాలు నిషేధం

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. నెలరోజుల పాటు ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం అందిందని, ఈ నేపథ్యంలో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమవారం నుంచి నవంబర్ 28 వరకు సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించినట్లు తెలిపారు. కాగా, ఏక్‌పోలీస్ విధానం అమలు, సస్పెండ్ చేసిన కానిస్టేబుళ్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళన ఉధృతమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు హైదరాబాద్‌లో ఆంక్షలు విధించారు.

# కమిషన్ చేతిలో కాళేశ్వరం ఎవిడెన్స్!

(మొదటి పేజీ తరువాయి)





తెలిపినట్లు కమషన్‌కు వివరించారు. జస్టిస్ ఘోష్ ఎదుట సోమవారం హాజరైన నల్లా వెంకటేశ్వర్లు... మౌఖికంగా చెప్పిన సమాధానాలన్నింటికి సంబంధించిన డాక్యుమెంట్లను, సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల మినిట్స్ కాపీలను అందజేశారు. చివరకు బ్యారేజీలలో నీళ్లు నింపడానికి సైతం ప్రభుత్వ పెద్ద (అప్పటి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి) నుంచే ఆదేశాలు వచ్చాయని తెలిపారు.

**ఆయన చెప్పిందే..**

సాధారణంగా నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నిపుణులైన ఇంజనీర్ల అంచనాలు, ఆలోచనల మేరకు డీపీఆర్(డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను రూపొందించి, తుది చర్చల తర్వాత ఆమోదిస్తారని, కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పన అంతా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారమే జరిగిందని వెంకటేశ్వర్లు కమిషన్ ముందు వెల్లడించారు. అలాగే కాళేశ్వరం డిజైన్లను ఫైనల్ చేయాలని కేసీఆర్ తమను ఆదేశించారని, ఆయన ఆదేశాలను పాటించటం తప్ప నాటి అధికారులకు మరోదారి లేకపోయిందని ఆయన కమిషన్ ముందు వాపోయారు. దీనికి రుజువుగా అన్నారం ఆక్సిస్ చేంజ్ డాక్యుమెంట్లు, జియో టెక్నికల్ ఫౌండేషన్ టెస్టుల వివరాల డాక్యుమెంట్లు, నాటి సమావేశాల మినిట్స్‌కు సంబంధించిన రికార్డులను, మూడు బ్యారేజీల వివరాలను ఆయన కమిషన్‌కు అందజేశారు. అనంతరం 'మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపాలే కారణమా? మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీరు నింపమని చెప్పింది ఎవరు? అని కమిషన్ వెంకటేశ్వర్లును ప్రశ్నించింది. నాటి ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకే తాము బ్యారేజీల్లో నీరు నింపామని వెంకటేశ్వర్లు కమిషన్ ముందు వెల్లడించారు. మేడిగడ్డ 7వ గేట్ కుంగుబాటుకు ఆపరేషన్, మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోవడమే కారణమని ఆయన కమిషన్ ముందు అంగీకరించారు.

# 2026లో గగన్ యాన్

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

అంతరిక్షానికి మనిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ గగన్‌యాన్ కొంత ఆలస్యం అవుతుందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ రీషెడ్యూల్‌ను తెలిపారు. ఇస్రో తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది కసరత్తు చేస్తున్నారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి పంపి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయిదా పడుతూ వచ్చింది.

# అర్జున్ అద్భుతం...

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

చెస్‌లో అరుదైన ప్రపంచ స్థాయి మైలురాయిగా భావించే 'లైవ్ చెస్ రేటింగ్స్‌లో 2800 పాయింట్ల మార్కు'ను దాటేసిన తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. సెర్బియా వేదికగా జరిగిన యూరోపియన్ చెస్ క్లబ్ కప్ టోర్నీలో అద్భుత ఆటతీరుతో ఆకట్టుకున్నాడని సీఎం పేర్కొన్నారు. ఈ ఫీట్ అందరికీ స్ఫూర్తినిస్తుందన్నారు. వెటరన్ గ్రాండ్ మాస్టర్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ తర్వాత లైవ్ చెస్ రేటింగ్ 2800 పాయింట్స్ దాటిన రెండో భారతీయుడిగా వరంగల్ యువతేజం అర్జున్ ఎరిగైసి రికార్డు నెలకొల్పడం సంతోషకరమని, ప్రపంచంలో ఇప్పటిదాకా ఈ ఫీట్ సాధించినవారు కేవలం16 మందే ఉండటం విశేషమని సీఎం పేర్కొన్నారు. కొద్ది రోజుల కిందట బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ లో భారత్ స్వర్ణం గెలవడంలో అర్జున్ కీలక పాత్ర పోషించడం, టీమ్ అందరూ ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం తలా రూ. 25 లక్షల ప్రోత్సాహకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# పత్తిరేటు తగ్గించడంపై అన్నదాతలు ఆగ్రహం

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :



ఈ ఏడాది మార్కెట్‌లో అక్టోబర్ 3న పత్తి సీజన్ ప్రారంభం కావడంతో గత నాలుగు రోజుల నుంచి మార్కెట్ కు పత్తి విరివిగా వస్తోంది. అయితే, ధరల తగ్గుముఖంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ నెల 25 శుక్రవారం ధర తక్కువగా ఉందంటూ నిరసనకు దిగారు. జెండా పాట క్వింటా రూ.6900 నిర్ణయించిన వ్యాపారులు, రైతుల ఆందోళనతో రూ.100 పెంచి రూ.7 వేల చొప్పున కొనుగోలు చేశారు. తాజాగా, సోమవారం రైతులు మరోమారు నిరసనకు దిగారు. శుక్రవారం పలికిన ధర కంటే రూ.200 తగ్గి రూ.6800 జెండాపాట నిర్ణయించడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ రేటు గిట్టుబాటు కాదంటూ కాసేపు నిరసన వ్యక్తం చేశారు. అయితే, పత్తి ధరలు తగ్గడానికి బేళ్లు, గింజల ధరలు పడిపోవడమే కారణమని వ్యాపారులు, అధికారులు పేర్కొంటున్నారు. బేళ్లు రూ.3750 నుంచి రూ.3300, గింజలు రూ.5500 నుంచి రూ.5300లకు పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో ఆ ప్రభావం పత్తి ధరపై పడుతున్నదని పేర్కొంటున్నారు. దాని ఫలితంగానే పత్తి ధర తగ్గించాల్సి వచ్చిందని సోమవారం ఆందోళనకు దిగిన రైతులను బుజ్జగించే ప్రయత్నం చేసి చివరకు వాళ్లు నిర్ణయించిన రూ.6800కే కొనుగోళ్లు చేపట్టారు. చేసేదేమీ లేక రైతులు అదే ధరకు అసంతృప్తితో విక్రయించారు.పెద్దదిగా చెప్పుకుంటున్న ఏనుమాముల మార్కెట్లో పత్తి ధర ఆదిలాబాద్ మార్కెట్ కంటే తక్కువగా ఉండడం విస్మయానికి గురిచేస్తోంది. సోమవారం ఆదిలాబాద్ మార్కెట్లో క్వింటా పత్తి రూ.7120 పలికినట్లు తెలుస్తోంది. అంటే ఆ మార్కెట్ కంటే ఏనుమాముల మార్కెట్ ధర రూ. 300పైనే తగ్గడం సందేహాలకు దారి తీస్తోంది. బేళ్ల ధరలు తగ్గాయని చెబుతున్న వ్యాపారులు.. అక్కడి వ్యాపారులకు ఈ ధరలు వర్తించవా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇక్కడి నుంచి రైతులు ఆదిలాబాద్‌కు వెళ్లలేరనే ధైర్యమో, లేక తెచ్చిన సరుకును తిరిగి తీసుకెళ్లలేరనే ధీమానో వరంగల్ వ్యాపారులు ధరల నిర్ణయంలో రైతులను దగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

# బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. రేవంత్ చేయించిన హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్‌పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు. హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి.. నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకొనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడుతారమోనని 52 ఏళ్ల బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులు ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్లే పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇల్లు కూలగొడుతారంట. హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారని కేటీఆర్ పేర్కొన్నారు. మీ దిక్కుమాలిన చర్యల కారణంగా పేదలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇళ్లు కూలగొట్టారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించాలా..? ఈ రాష్ట్రంలో పేద వాళ్లకు మాత్రమే చట్టాలున్నాయా..? రేవంత్ రెడ్డి నీ అన్నకు మాత్రం ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఇల్లుకు నోటీసులిస్తారా..? పేదవాళ్లు పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇల్లు కూల్చటమనేది ఇంతకంటే దిగజారిన, దిక్కుమాలిన చర్య ఏదైనా ఉంటుందా? ఎన్నో హామీలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కడతాం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు అన్నారు. ఒక్క ఇల్లు కట్టలేదు. కానీ ఎన్ని ఇళ్లు కూలగొట్టవో ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

**వేదశ్రీ కుటుంబానికి అండగా ఉంటాం...**

హైడ్రా కూల్చివేతల కారణంగా ఇంటితో పాటు తన పుస్తకాలు కోల్పోయిన చిన్నారి వేదశ్రీ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వేదశ్రీ తో మాట్లాడి ఇళ్లు కూల్చివేసిన రోజు ఏం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలు కోల్పోయిన వేదశ్రీకి పుస్తకాలతో పాటు బ్యాగులను అందించారు. వారి కుటుంబానికి కూడా కేటీఆర్ ఆర్థికసాయం అందించారు. హైడ్రా కూల్చివేతల కారణంగా మా పిల్లలు, కుటుంబం మొత్తం రోడ్డున పడిందని కేటీఆర్‌కు వేదశ్రీ కుటుంబ సభ్యులు తమ ఆవేదనను చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిన రిజిస్ట్రేషన్లలో కట్టుకున్న ఇళ్లను కూల్చివేస్తూ పేదల పట్ల రేవంత్ సర్కార్ నిర్దయగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు. సడెన్‌గా వచ్చి పేదల ఇండ్లను అప్పటికప్పుడు కూల్చివేయటమనేది చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పేదలన్న మానవత్వం కూడా చూపించకుండా ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు తప్పకుండా ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. వేదశ్రీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ తరపున న్యాయసాయం అందిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.



# సీఎం సెక్యూరిటీలో భారీ మార్పులు

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది. సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు.

# వడోదరలో సి295 ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రం

ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో :



గుజరాత్‌లోని వడోదరలో సి295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోడీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ దీనిని నెలకొల్పింది. ఐరోపాకు చెందిన ఈ సంస్థ బయటి దేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గతేడాది నుంచే భారత్‌కు చేరుకోవడం మొదలైంది. ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ 'మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్‌స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. ''ఇటీవల భారత్ ముద్దు బిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే.. నేడు ఇక్కడ మన మధ్యే ఉండేవారు. ఎక్కడ ఉన్నా ఆయన దీనిని చూసి సంతోషిస్తారు'' అని మోదీ నివాళి అర్పించారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్, టాటాల భాగస్వామ్యం భారత వైమానిక రంగ పురోగతికి బాటలు వేస్తుందన్నారు. ఇతర ఐరోపా దేశాలు భారత్‌కు వచ్చేందుకు ఇది ద్వారాలు తెరిచిందని పేర్కొన్నారు. రెండేళ్ల తర్వాత ప్రధాని డేట్లను రిజర్వు చేయండి..ఈ సందర్భంగా టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. నేటినుంచి కచ్చితంగా రెండేళ్లలో తొలి విమానం డెలివరీ చేస్తామని ప్రధానికి హామీ ఇచ్చారు. ఆ రోజు మళ్లీ ప్రధాని ఇక్కడికి వచ్చి దానిని ఆవిష్కరించేందుకు వీలుగా తేదీని రిజర్వ్ చేసేలా పీఎంవోను కలిసి పనిచేస్తామన్నారు. టాటా గ్రూప్‌నకు చెందిన 200 మంది ఇంజినీర్లు ఇప్పటికే స్పెయిన్‌లో శిక్షణ పొందుతున్నారన్నారు. తాము 40ఎస్ఎం ఈలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం 2012 నుంచే దివంగత రతన్ టాటా కృషి చేసినట్లు చెప్పారు. ఎయిర్ బస్ సంస్థతో స్నేహ సంబంధాలు నడిపి ఈ భాగస్వామ్యానికి పునాది వేశారన్నారు.

# మోమోస్ తిని మహిళ మృతి

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :


మోమోస్ తిని మహిళ మృతి చెందగా.. సుమారు 60 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం(31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 60 మంది వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మోమోస్ తిన్నవారిలో దాదాపు 10 మంది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. మోమోస్‌తో పాటు ఇచ్చే మయోనైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

**మోమోస్ తయారు చేసిన సంస్థ సీజ్...**

మోమోస్ తయారు చేసిన సంస్థను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. చింతల్ బస్తీలో మోమోస్ తయారు చేసినట్లు గుర్తించి శాంపిల్స్ సేకరించారు. సదరు సంస్థకు ఎలాంటి అనుమతులు లేనట్లు జీహెచ్ఎంసీ అధికారులు తేల్చారు.

# రాష్ట్రంలో ఆర్ఎస్ బ్రదర్స్ సర్కార్

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :



తెలంగాణలో ఆర్ఎస్ బ్రదర్స్ సర్కారు నడుస్తోందని, రేవంత్ రెడ్డికి విషం తప్ప విజన్ లేదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆర్ఎస్ అంటే రేవంత్, సంజయ్ సర్కారు అని చెప్పారు. రేవంత్ రెడ్డి తానా అంటే.. బండి సంజయ్ తందానా అంటున్నారని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ జన్వాడ ఫాంహౌస్‌పై పోలీసుల దాడి ప్రభుత్వ కుట్ర అని పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనలేకనే.. కేటీఆర్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. అది ఫాంహౌస్ కాదని, రాజ్ పాకాల ఇల్లు అని స్పష్టం చేశారు. రేవ్ పార్టీ అని అసత్య ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి అది ఫ్యామిలీ ఫంక్షన్ అని చెప్పారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా..? అని ప్రశ్నించారు. అక్కడ కేటీఆర్ సతీమణి లేరని అన్నారు. బాధ్యత కలిగిన కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆయన కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నారా..? రేవంత్ సహాయ మంత్రిగా పనిచేస్తున్నారా..? అని ప్రశ్నించారు.


**కేటీఆర్‌పై బురదజల్లే ఉద్దేశంతోనే..**

కేటీఆర్‌పై బురదజల్లే ఉద్దేశంతో బావమరిదిపై డ్రగ్స్ కేసు అంటూ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం జన్వాడ ఫాంహౌస్‌లో పార్టీ, డ్రగ్స్ అంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. రాజ్ పాకాల నివాసంలో ఫంక్షన్ ఉన్న విషయం ప్రభుత్వానికి ముందే తెలుసునన్నారు. రాష్ట్రంలో బాంబులు పేలుతాయని మంత్రులు, కాంగ్రెస్ నేతలు ముందుగానే చెప్పారని గుర్తు చేశారు. వాళ్లు చెప్పినట్లుగానే చేశారని, కానీ ఫ్యామిలీ ఫంక్షన్‌పై దాడి చేయడం చూస్తుంటే ఇది పక్కా ప్రణాళిక అని తెలిసిపోతోందన్నారు. ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరించడం దారుణమన్నారు. రాజకీయ కక్ష సాధింపు కోసమే కేటీఆర్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు పోలీసులు, ఎక్సైజ్ అధికారులు లొంగవద్దన్నారు. వ్యవస్థలపై నమ్మకం పోయేలా చేయవద్దని కోరారు. రోజురోజుకూ ప్రభుత్వంపై వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని, కుటుంబ ఫంక్షన్‌ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# రెండ్రోజులు టైమ్ ఇవ్వండి

ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :





జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసులో విచారణకు హాజరయ్యేందుకు పాకాల రాజుకు రెండు రోజులు సమయం ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారమే విచారణలో ముందుకు వెళ్లాలని కోర్టు సూచించింది. ఫాంహౌస్‌లో పార్టీ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. పార్టీ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని.. నేడు విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. అడ్రస్ ప్రూఫ్, కేసుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. విచారణకు రాకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసులకు అందుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో ఉన్న నోటీసులను రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి అతికించారు. పోలీసుల నోటీసుల నేపథ్యంలో హైకోర్టును రాజ్ పాకాల ఆశ్రయించారు. అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ విచారించింది. పిటిషన్ తరపు న్యాయవాది మయూర్ రెడ్డి.. వాదనలు వినిపించారు.

**ఇరు పక్షాల వాదనలు...**

''రాజ్ పాకాల ఇంట్లో పార్టీ చేసుకుంటే అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారు. రాజ్ పాకాల ఉద్యోగికి డ్రగ్ పాజిటివ్ వస్తే.. రాజ్ పాకాలను నిందితుడిగా చేర్చారు. డ్రగ్స్ టెస్ట్‌కు సాంపుల్ ఇవ్వాలని మహిళలను ఇబ్బంది పెట్టారు. ప్రతిపక్ష నేత కేటీఆర్ బావమరిది కనుకనే ఆయన్ను టార్గెట్ చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసులు పెట్టారు'' అని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ''మేము అరెస్ట్ చేస్తామని ఎక్కడ చెప్పలేదు. ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్ట్ చేయలేదు. అక్రమంగా మద్యం బాటిళ్లు లభించడంతో పాటు ఒక వ్యక్తికి డ్రగ్ తీసుకున్నట్లు పాజిటివ్ వచ్చింది. ఇందులో రాజకీయ దురుద్దేశం లేదు. రాజ్ పాకాలకు నిబంధనల ప్రకారమే 41a నోటీసులు ఇచ్చాం'' అని కోర్టుకు ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. తర్వత మళ్లీ.. రాజ్ పాకాల న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు నిపించారు. ''రాజ్ పాకాలకు ఈరోజు ఉదయం 9:30 గంటలకు నోటీసు ఇచ్చి ఉదయం11.00 గంటలకు విచారణకు రమ్మన్నారని తెలిపారు. '' మాకు అరెస్ట్ చేసే ఉద్దేశం లేదు. విచారణకు రాకపోతే అరెస్ట్ చేస్తామని నోటీసులో పేర్కొన్నారు. విచారణలో సమాచారం లేదా ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటాం'' అని ఏఏజీ కోర్టుకు తెలిపారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

# మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఏకగ్రీవ తీర్మానం

**గజ్వేల్, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

గజ్వేల్ పట్టణంలోని వెజ్, నాన్‌వెజ్ సమీకృత మార్కెట్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అధ్యక్షతన నూతన పాలకవర్గం రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత మార్కెట్ చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి పనిచేస్తుందని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని, పంటకు రైతుల తమ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని అమ్మి గిట్టుబాటు ధరలు పొందాలని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. అన్ని మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, కొనుగోలు కేంద్రంలోని రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 రూపాయలు బోనస్ ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డిని వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్‌ను, డైరెక్టర్లను మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి రాజమౌళి శాలువలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, ఏడీఏ బాబునాయక్, ఏవో నాగరాజు, సూపర్‌వైజర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డీసీఎం క్లీనర్ మృతి

**తూప్రాన్, అక్టోబర్ 28 ప్రజస్వరం :**

గుర్తుతెలియని వాహనం ఢీకొని డీసీఎం క్లీనర్ మృతి చెందిన సంఘటన సోమవారం తూప్రాన్ నేషనల్ హైవే 44పై చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నిజామాబాద్‌కు చెందిన మోబిన్ (25) డీసీఎం క్లీనర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం డీసీఎం నిజామాబాద్ నుండి హైదరాబాద్‌కు వెళ్తుండగా తూప్రాన్ బైపాస్ రోడ్డులో దాబా వద్ద వాహనం నిలుపారు. అందులో నుండి దిగుతున్న క్లీనర్ మోబిన్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో మొబిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న తూప్రాన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ట్రాన్స్ ఫార్మర్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలు



**దౌల్తాబాద్, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం అందే గ్రామానికి చెందిన గణేష్ దౌల్తాబాద్ మండలం దొమ్మాట నుంచి చెప్యాల వైపునకు వెళ్తుండగా దొమ్మాట గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గద్దెకు ఢీకొనడంతో విద్యుత్ షాక్ తగిలి కుడి చేయి కాలిపోయింది. స్థానికులు గమనించి దౌల్తాబాద్ 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహన పైలెట్ నర్సింలు, టెక్నీషియన్ దేవేందర్ లు ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ప్రజావాణిలో 86 దరఖాస్తుల స్వీకరణ
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

గ్రీవెన్స్‌లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ధరణి సమస్యలు 30, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 14, పింఛన్లు 02, ఎంప్లాయ్‌మెంట్ 01, రుణమాఫీ 03, ఇతర సమస్యలు 36, మొత్తం 86 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కామారం గ్రామంలో ముత్యాలమ్మ ఆలయం నూతనంగా నిర్మించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రోహిత్ రావు అమ్మవారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కామారం మాజీ సర్పంచ్ సుధాకర్, ఎల్లం, రాములు, శ్రీశైలం, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే వారిని గెలిపిద్దాం

**మెదక్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

ఉపాధ్యాయ, ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించే వ్యక్తి వంగ మహేందర్‌రెడ్డి అని పీఆర్టీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఉపాధ్యాయులను కలిసి పీఆర్టీయూ సంఘం బలపరిచిన అధికారిక అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిని తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న వ్యక్తి వంగ మహేందర్‌రెడ్డి అన్నారు. ఆయనను గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారినిక కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మెదక్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరేశం, గంగారం హవేలీ ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు నాయక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 21వ అఖిల భారత పశు గణన పోస్టర్‌ను మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశు గణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్‌కు సహకరించి పశు గణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పిస్తామన్నారు. పశు గణన సమాచారం సేకరణ కోసం మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు ఉండగా, 81 మంది సూపర్వైజర్లతో పాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటారని తెలిపారు. పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుదరణ కార్యక్రమాన్ని పశుసంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. పాడి పశువులు గొర్రెలు, మేకలు, కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు, వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్‌లో భారత్ పశుదాన్‌లో నమోదు చేస్తారన్నారు. పశువులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటలైజేషన్ ద్వారా పోర్టల్లో నమోదు చేస్తారని తెలిపారు. సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికిస్తారన్నారు. కార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య, మండల పశు వైద్యాధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి

**తూప్రాన్, అక్టోబర్ 28, ప్రజాస్వరం :**

వారం రోజుల ట్రైనింగ్ పూర్తి చేసుకున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులు విధి నిర్వహణలో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన ముగింపు కార్యక్రమంలో భాగంగా వారిని ఘనంగా సన్మానించి మొమెంటోను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాజా మోయిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతి సచ్చిదానంద ఫేర్వెర్ హోల్‌సేల్ ప్రారంభం



**జగదేవ్ పూర్, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

జగదేవ్‌పూర్ మండలం కేంద్రంలో సోమవారం శ్రీగణపతి సచ్చిదానంద ఫేర్వెర్ హోల్ సేల్ అండ్ రిటైల్ ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో బాణాసంచా హోల్ సెల్‌లో లభిస్తాయన్నారు. స్థానిక ప్రజలు అన్ని శుభకార్యాలకు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాగరాజు, చిన్న సత్యం, హరిప్రసన్నారెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి..




**కీసర, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

ఎండ, వాన, పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబాలను కూడా త్యజించి ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసు అమర వీరులను స్మరించుకోవాలని కీసర ఎస్ఐ నాగరాజు అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా కీసర పోలీస్ స్టేషన్ సీఐ వెంకటయ్య పర్యవేక్షణలో సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం సెరినిటి పాఠశాలలో ఎస్ఐ నాగరాజు నేతృత్వంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నాగారం పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగారాజు మాట్లాడుతూ ప్రజా రక్షణకై అమరులైన ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి గౌరవం చూపించటం, మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో నాగారం సెరెనిటీ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**మెదక్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద సూచనల మేరకు సోమవారం మెదక్ సబ్ జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాల తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి ముద్దాయిలకు లీగల్ ఏడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్, ప్రీ భార్గెనింగ్ చట్టాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెదక్ జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, మెదక్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిసా బేగం, మెదక్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.14 కోట్లతో మార్కెట్ యార్డులో అదనపు గదులు

## ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్





**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**
వికారాబాద్ కూరగాయల మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్‌లోని కూరగాయల మార్కెట్‌లో రూ.1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి అనుమతులు ఇచ్చారన్నారు. మార్కెట్‌కు అవసరమైన అభివృద్ధి పనులు చేసుకోవచ్చన్నారు. మార్కెట్‌లో ఇతర వసతులకు కూడా ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను స్పీకర్ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మార్కెటింగ్, మత్స్య శాఖల అధికారులు, మత్స్య సంఘాల సభ్యులు, కూరగాయల వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

**నందివాగు, సర్పన్‌పల్లి ప్రాజెక్టుల్లో చేపపిల్లల విడుదల...**
రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై చేప పిల్లలను చెరువులు, ప్రాజెక్టులలో విడుదల చేస్తున్నదని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. సోమవారం వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్‌పేట నందివాగు ప్రాజెక్ట్, వికారాబాద్ మండలం గొట్టిముక్కల సమీపంలోని సర్పన్‌పల్లి ప్రాజెక్ట్‌లలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న చేప పిల్లలను స్పీకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న చేపల రకాలను పెంచితే అధిక లాభాలు వస్తాయని తెలిపారు. అవసరమైన చోట మత్స్యకార భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. కోట్‌పల్లి చెరువు అభివృద్ధి, సుందరీకరణ కోసం అడగగానే సీఎం రూ.110 కోట్లు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గంలోని మిగిలిన చెరువుల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. చెరువులు, ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ద్వారా రైతుల పొలాలకు మంచిగా సాగునీరు అందుతుందని, చేపల పెంపకంతో మత్స్యకారులకు మంచి లాభాలు వస్తాయన్నారు. టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు.

# కేజీబీవీలో ముందస్తు దీపావళి వేడుకలు



**వికారాబాద్, అక్టోబర్ 28(ప్రజా స్వరం) :**
కేజీబీవీలో బషీరాబాద్ పాఠశాల విద్యార్థినులతో ముందస్తు దీపావళి సంబురాలు జరుపుకొన్నారు. మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో సోమవారం బషీరాబాద్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయలో మంచ్ జాతీయ కార్యక్రమం ఆనంద్ సబ్‌కే లియే కార్యక్రమంలో భాగంగా ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సర్డా మాట్లాడుతూ బాలికలకు లైబ్రరీ బుక్స్ ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సుధాకర్, మంచ్ ప్రెసిడెంట్ అనిల్. సెక్రటరీ సచిన్, కోశాధికారి అరుణ్, నిహర్ సోమనీ, పవన్‌సోని, దినేష్ పర్ధని, రోహిత్ అగర్వాల్, సునీల్ సర్ధ, గుడ్డు బూబ్, రమాకాంత్ పండిట్, ఆశిష్ సర్ధా, కిషన్ బూబ్, శ్రీకాంత్ సర్ధా, ప్రిన్సిపాల్ సునంద, అధ్యాపకులు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, రవీందర్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నాగారం మున్సిపల్ కమిషనర్



**కీసర, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**
నాగారం మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 18వ వార్డ్ కౌన్సిలర్ పంగ హరిబాబు, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజినీర్ సుదర్శన, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి అనూహ్య స్పందన



**నార్సింగి, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**
కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం ప్రతి సోమవారం మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో 3 ఫిర్యాదులు అందాయని స్థానిక తహశీల్దార్ తెలిపారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఆనంద్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. నార్సింగి గ్రామం నుంచి రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై రెండు దరఖాస్తులు, ఇల్లు మంజూరు చేయాలని ఒక దరఖాస్తు వచ్చినట్లు షేక్ కరీం తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని, ఇల్లు మంజూరు కోసం వచ్చిన దరఖాస్తును ఎంపీడీవో కార్యాలయానికి బదిలీ చేశామన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



**వికారాబాద్, అక్టోబర్ 28(ప్రజా స్వరం) :**
ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజావినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యానాయక్ స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (119) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏలు, బిల్లులు చెల్లించాలి

## తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్



**చేగుంట, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహశీల్దార్ కేంద్రాల వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏలు, ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యాచరణలో భాగంగా చేగుంట తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పీఆర్సీ కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలన్నారు. జీపీఎఫ్, సరెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, ఈ కుబేర్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, కృష్ణమూర్తి, తపస్ జిల్లా బాధ్యులు కృష్ణమూర్తి, ప్రభాకర్, సుమతి, యాదగిరి, సిద్ధిరాములు, రాజేశ్వర్, రఘుపతి, మండల బాధ్యులు, సరస్వతి, వసంత, శారద, ఉమామహేశ్వరి, ఉమాదేవి, విజయలత, రమ, రమాదేవి, వసంత, రజనీదాస్ పాల్గొన్నారు.

# డీఏలు, పీఆర్సీని అమలు చేయాలి



**నార్సింగి, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**
ఉద్యోగ ఉపాధ్యాయులకు రావల్సిన డీఏలను వెంటనే విడుదల చేసి, పీఆర్సీని అమలు చేయాలని నార్సింగి మండల తపస్ అధ్యక్షులు తీగుల్ల స్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నార్సింగి మండల తహశీల్దార్ షేక్ కరీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయలని ప్రభుత్వాన్ని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. క్యాబినెట్ సవమవేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర అసంతృప్తికి గురిచేసినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సభ్యులు రమేష్, సంతోష్, కిషన్, వెంకటేశ్వర్లు బాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడులు



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**
జిల్లాలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు వికారాబాద్‌లోని మద్గుల్ చిట్టంపల్లి శివారులో ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.21,570, 4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వికారాబాద్ పీఎస్ పరిధిలోని సూర్యప్రకాశ్ కాలనీలో ఆటో ట్రాలీల్లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 7.8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, 2 ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీలో ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని.. వారి నుంచి రూ.16,120, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని యాలాల పీఎస్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. తాండూరుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంతారం గ్రామంలో ఆరుగురు పేకాటరాయుళ్లను పట్టుకొని వారి నుంచి రూ.10,090, 6 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. వారిపై తాండూరు పీఎస్‌లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా.. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల గురించి టాస్క్‌ఫోర్స్ అధికారులను సంప్రదించడానికి జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు సెల్ నం. 8712670022ను సంప్రదించాలన్నారు.

# నింద మోపడంతో వ్యక్తి ఆత్మహత్య

**దౌల్తాబాద్, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**
ఈత కల్లు దొంగతనం చేశారని నేరం మోపి జరిమానా విధించడంతో తీవ్ర మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్యాల ఆంజనేయులు (34) గత కొంతకాలంగా ముంబాయికి వలస వెళ్లి అక్కడే పని చేసుకుంటూ ఉంటున్నాడు. 15 రోజుల క్రితం సొంత గ్రామం ముత్యంపేటకు వచ్చాడు. ఈ నెల 24న పంచమి పరుశరాములు, తోడంగి రామచంద్రంతో పాటు ముత్యాల ఆంజనేయులు గ్రామంలోని ఈతవనంలో ఈత కల్లు దొంగతనం చేశారని నేపంతో గ్రామానికి చెందిన తోడంగి ఆంజనేయులు, తోడంగి స్వామి, తోడంగి కరుణాకర్, తోడంగి చంద్రం, ఈరంగారి ఎల్లం, తోడంకి ముత్యం, తోడంగి స్వామి, తోడంగి పరశురాములు కలిసి ఈ నెల 25 వ తేదీన గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ నిర్వహించి ముగ్గురిని చితకబాదారు. రూ.2 వేల జరిమానా విధించారు. ఈ సంఘటనతో చెయ్యని నేరాన్ని మోపారని తీవ్ర మనస్తాపం చెందిన ఆంజనేయులు సోమవారం సాయంత్రం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు మృతికి కారణమైన 8 మందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతుడి సోదరుడు ముత్యాల రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు.

# సమాజంలో ఉపాధ్యాయ పాత్ర మరువలేనిది

## మండలవిద్యాధికారి గజ్జెల కనకరాజు



**దౌల్తాబాద్, అక్టోబర్ 28( ప్రజాస్వరం) :**
అంకిత భావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచే వారే ఉపాధ్యాయులు అని దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం గాజులపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ అధికారి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ గాజులపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాజసింహ, అనిల్‌కుమార్‌రెడ్డి ఇద్దరు ఉపాధ్యాయులు సుమారు 13 సంవత్సరాలు గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో సేవలందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఇతర మండలాలకు వెళ్లడం జరిగింది. ఇద్దరు ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు. గ్రామంలో అందించిన సేవలకు గాను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అందరూ ఉపాధ్యాయులు ఘనమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీరు నేర్పినటువంటి క్రమశిక్షణతోటే విద్యార్థులు సక్రమమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని తల్లిదండ్రులు తమ ఉపన్యాసాల ద్వారా ప్రసంగించారు. విద్యార్థులు తమ యొక్క అనుభవాలను వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నవీన్ కుమార్‌రెడ్డి, నర్సింహులు, సీఆర్పీ రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నార్సింగి, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

నార్సింగి మంజీరా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, ఎఫ్‌పీసీ సొసైటీ చైర్మన్ బక్కన్నగారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. మంజీరా ఎఫ్‌పీసీ ఆధ్వర్యంలో గత సీజన్‌లో వడ్ల కొనుగోలు బాగా నిర్వహించారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేశారన్నారు. ఈ సీజన్‌లో కూడా రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వడ్ల తరలింపులో లారీలు, సంచులు మొదలగు సమస్యలతో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, దీనికి తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడే విధంగా, రైతులను సహకరించే విధంగా వసతులు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు విజృంబన, డైరెక్టర్లు నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎల్లం, సీఈవో సూర్య, అకౌంటెంట్ రాశి, రైతులు నారాయణరెడ్డి, నారాయణ, స్వామి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవోను రద్దు చేయాలి



**దౌల్తాబాద్, అక్టోబర్ 28 (ప్రజాస్వరం) :**

గత ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చిన చీకటి జీవో 317 జీవో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని 317 జీవో బాధిత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేస్తూ 317 జీవోను తీసుకువచ్చిందని దానివల్ల అనేక మంది ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగం చేయాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా అధికారంలో రాగానే 48 గంటల్లో 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగస్తులను 300 నుంచి 400 కిలోమీటర్ల సుదూర దూర ప్రాంతాలకు బదిలీ చేయడం జరిగింది.ఇట్టి శాశ్వత బదిలీల కారణంగా ఉద్యోగస్తులు తమ సొంత జిల్లాలను వదిలి ఉద్యోగం చేయాల్సి వస్తుంది. ఈ సమస్యను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జీవో శాశ్వత పరిష్కారం కొరకు గత పది నెలల క్రితం మంత్రుల సమక్షంలో సబ్ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగ జేఏసీల ద్వారా ఉద్యోగస్తులు ద్వారా వినుతలను స్వీకరించి నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ఇట్టి సబ్ కమిటీ నివేదికను ఉద్యోగస్తులకు దీని ప్రతిని అందించి అందరికీ న్యాయం అయ్యే విధంగా 317 జీవోను శాశ్వత పరిష్కారం చేస్తానని చెప్పారు. సబ్ కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయకుండా న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని కారణంతో కాలయాపన చేస్తుందన్నారు. కావున వెంటనే సబ్ కమిటీ నివేదికను బహిర్గతం చేసి 317 జీవో బాధితులు అందరికీ శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# పాండురంగ భజన మండలి అధ్యక్షుడు మృతి

**చిన్న శంకరంపేట, అక్టోబర్28 (ప్రజాస్వరం) :**

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో పాండురంగ భజన మండలి అధ్యక్షుడు బొల్లు యాదగిరి ఆదివారం అనారోగ్యానికి గురై మృతి చెందాడు. వారి అకాల మరణాన్ని గ్రామంలో పలు పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామానికి చెందిన ప్రభాకర్ శర్మ యాదగరికి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. భక్త మార్కండేయ పద్మశాలి సంఘం తరఫున రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. భజన మండలి సభ్యులు బొమ్మెర్ల లక్ష్మణ్ రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోవధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని పలువురు కోరుకున్నారు. అలాగే గ్రామ మాజీ సర్పంచులు అయ్యోరి లక్ష్మణ్, మచ్చ సిద్ధిరాములు, చిలుక నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ సిద్ది రెడ్డి గోవర్ధన్ రెడ్డి, సాదుల ప్రభాకర్, సాదుల సిద్ధిరాములు, నందాల శ్రీనివాస్, శంభుని రాజకుమార్‌గౌడ్ వారి కుటుంబానికి చేదోడుగా ఉండి మనోధైర్యం కలిపించారు.

# పేదవాడికి వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- లిఫ్ట్ ఇరిగేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్వ వైభవం తెచ్చింది
- 4 వేల ఎకరాలకు మెట్ట ప్రాంతాలకు సాగునీరందించాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహా



**మెదక్, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

రాష్ట్రంలో పేదవాడికి విద్యా వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి దామోదర్ రాజ నర్సింహా అన్నారు. సోమవారం సంగారెడ్డి, మెదక్ జిల్లాలో విస్తృత పర్యటించారు. ఈ సందర్భంగా ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన, మెదక్ జిల్లా రేగోడ్ మండలం టిలిగంపల్లి గ్రామంలో బోరంచ ఎత్తిపోతల పథకం, ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ భారీ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొరంచ ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్‌కు పూర్వవైభవం వచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా 4000 ఎకరాలకు వ్యవసాయదారులకు మెట్ట ప్రాంతాలకు నీరు అందించాలని ఉద్దేశ్యంతో ఆనాడు 21 కోట్లలతో బొరంచ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి శంకుస్థాపన చేశామన్నారు. మంజీరా నది అంటే ఇంటర్ స్టేట్ నది మన వాటా మనకు ఉంటది ఇతర రాష్ట్రాల వాటా వాళ్లకు ఉంటుందన్నారు. మంజీరా మహారాష్ట్ర, కర్ణాటక సంబంధించిందని ఆ వాటాను మన ప్రాంతానికి మంజూరు చేయించి సంపూర్ణంగా వాడుకోవాలని ఆయకట్టు పెంచి లింగంపల్లి, మార్పల్లి, చౌదర్ పల్లి, రేగోడు, కొత్వాల్ పల్లి, వరకు నీళ్లు అందించాలన్నారు. రూ.7 కోట్లలతో పైప్‌లైన్ ద్వారా నీళ్లు అందించాలనే ఉద్దేశ్యంతో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రూ.6 కోట్ల రూపాయలతో మర్పల్లి బ్రిడ్జ్ మంజూరవుతుందని, విద్యా వైద్యం ప్రతి పేదవాడి అందించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అని వివరించారు. రూ.11 కోట్లతో వట్టిపల్లి మార్కెట్‌ను తీర్చిదిద్దామని తెలిపారు. రూ.12 కోట్లతో 30 పడకల ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. వట్‌పల్లి అనేది 6 గ్రామాలకు గుండెకాయ అక్కడ హాస్పిటల్ అవసరం ఎంతైనా ఉందన్నారు. రహదారులు విస్తరణ జరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ, 20 నిమిషాల్లో గాయపడ్డ వ్యక్తిని ఆస్పత్రికి చేరాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి మధ్యలో కంకలో, నిజాంపేట్‌లో, జోగిపేట్ ట్రామలో సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు.

**రేగోడు మండలంలో 75శాతం రుణమాఫీ...**

రేగోడు మండలనికి పార్టీలకతీతంగా 75శాతం రుణమాఫీ అయిందనీ, మరికొంత కావాల్సి ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరు మీద ఇల్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయం చేయొద్దని సూచించారు. పేదవాడికి ఇల్లు ఇవ్వడం అనేటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అన్నారు. పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. కులగణన ద్వారా ఆ కులానికి చెందిన సంఖ్య ఎంత ఉంది అనేది తెలుస్తుందని, దాని ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారి స్థితిగతులు తెలుస్తాయన్నారు. ఈ డేటా ఆధారంగానే విద్య, ఉద్యోగ, సంక్షేమం, అభివృద్ధి ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలు జనాభా దమాషా ప్రకారం అందించవచ్చు అని కులగణను ముఖ్యమంత్రి ప్రకటన చేశారన్నారు. దళితులలో కూడా అసమానత ఉండకూడని సుప్రీంకోర్టు తీర్పించిందనీ, సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ముఖ్యమంత్రి స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. జాబ్ క్యాలెండర్‌ను ఏర్పాటు చేసి పది వేల ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా నింపారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ కు, సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వర్గాలు భేదాలు లేకుండా కలిసికట్టుగా పదవిలో ఉండాలని ఆకాంక్ష నాకుంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏక పక్షంగా నియతృత్వంగా పరిపాలించింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షానికి కూడా స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు. రాబోయే నాలుగు మాసాల్లో బోరాంచ లిఫ్ట్ ఇరిగేషన్ అనేది కంప్లీట్ చేస్తామన్నారు.


**బీఆర్ఎస్ పదేండ్లు పాలించి.. చుక్క నీరు ఇవ్వలేదు..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పాలించి ఈ ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వలేదని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. బై ఎలక్షన్ సమయంలో హరీశ్‌రావు వచ్చి మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. రేగోడు మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని ఓడినప్పుడు కూడా ఈ మండలం మంచి మెజార్టీ ఇచ్చిందన్నారు.

**బొరంచ ఎత్తిపోతలకు వైఎస్సార్ శంకుస్థాపన..**

బొరంచ ఎత్తి పోతల పథకం హరీశ్‌రావు ప్రారంభించారని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నారని, అది వాస్తవం కాదని దివంగత రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. సమయం లేక దాని ప్రారంభించుకోలేకపోయామని దురదృష్టకరం అన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాలు ఎకరాలు అధికారంలో ఉన్న ఒక ఎకరానికి సాగు నీరు అందించలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు ఒక ఎకరాకు సాగునీరు అందించలేదన్నారు. ఏడున్నర కోట్లతో కొత్త టెక్నాలజీతో గ్రావిటీ మెయిన్స్‌తో రేగోడు సస్యశ్యామలం కాబోతుందన్నారు. గత బీఅర్ఎస్ ప్రభుత్వం బసవేశ్వర, సంగమేశ్వర కాలేశ్వరం నుంచి నీళ్లు తీసుకొస్తామని చెప్పి ఒక ఎకరానికి కూడా నీళ్ల అందించలేదన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం బై ఎలక్షన్‌లో వచ్చినప్పుడు హరీశ్‌రావు వచ్చి అమలు కానీ హామీలు ఇచ్చారని ఆరోపించారు. నారాయణఖేడ్‌కు బంగారు పూత పూస్తామని చెప్పి సిద్దిపేటను అభివృద్ధి చేశారన్నారు. నారాయణఖేడ్ ఒక కన్ను, సిద్దిపేట ఒక కన్ను చెప్పి హరీశ్‌రావు నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని నిండా ముంచారన్నారు. 19 టీఎంసీల సింగూరు నీళ్లను మిడ్ మానేరుకు తరలించి సింగూర్‌ను కాలి చేశారన్నారు. సింగూరు జలాలు తమకు కావాలని సంగారెడ్డిలో ధర్నా నిరాహార దీక్ష చేశామని గుర్తుచేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి బడ్జెట్‌లో ఒక్క రూపాయికుడ కేటాయించలేదన్నారు. కుడి కన్నును ఆందోల్ మీద పెట్టీ ఎడమ కన్ను నారాయణఖేడ్ నియోజకవర్గం మీద పెట్టి అభివృద్ధి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.







# ప్రధాన రహదారిపై డీసీఎం బీభత్సం

**చేగుంట, అక్టోబర్ 28 (ప్రజా స్వరం) :**

అజాగ్రత్తగా అతివేగంగా డీసీఎం వాహనాన్ని నడుపుతూ ప్రధాన రహదారిపై బీభత్సం సృష్టించిన సంఘటన చేగుంట మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నిజాంబాద్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. అదే వేగంతో రోడ్డుపై నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులకు ఢీకొట్టింది. దీంతో వారికి తీవ్రగాయాలయ్యాయి. వేగాన్ని నియంత్రించని డీసీఎం డ్రైవర్ బైకును ఢీ కొడుతూ పక్కనే ఉన్న చెట్టుకు ఢీ కొట్టి ఆగిపోయింది. ప్రధాన రహదారిపై డీసీఎం వాహనం బీభత్సం సృష్టించడంతో మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ రబ్బాని, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ రబ్బాని పరిస్థితి విషమంగా ఉంది. డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని తోవడంతో పాటు అతివేగం ప్రమాదానికి కారణమని తెలుస్తుంది. విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# చిత్తు బొత్తు ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవు

## తూప్రాన్ సీఐ రంగాకృష్ణ



**తూప్రాన్, అక్టోబర్28, ప్రజాస్వరం :**

చిత్తు బొత్తు ఆటలు ఆడితే కఠిన చర్యలు తప్పవని తూప్రాన్ సీఐ రంగాకృష్ణ హెచ్చరించారు. సోమవారం తూప్రాన్ మండలం ధాతర్‌పల్లి, మాసాయిపేట మండలం చెట్ల తిమ్మయిపల్లి గ్రామ శివారులో చిత్తు బొత్తు ఆటలు ఆడుతున్న స్థావరంపై సీఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. వెల్దుర్తి, మనోహరాబాద్ ఎస్ఐలు పోలీసు సిబ్బందితో కలిసి సీఐ రంగాకృష్ణకు వచ్చిన సమాచారం మేరకు చిత్తు బొత్తు ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించి 12 మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో 6 సెల్‌ఫోన్లు, 6 బైకులు, రూ.24,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ చిత్తుబొత్తు పైసల ఆట తూప్రాన్ మండల పరిధిలో గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుందని గుర్తించామని సీఐ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, చిత్తుబొత్తు ఇతర ఆటలాడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చిత్తుబొత్తు ఆటను తూప్రాన్‌కు చెందిన గణేష్, సద్దాంతో కలిసి కొందరు వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. త్వరలోనే వీరందరిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సీఐ రంగాకృష్ణ తెలిపారు.


## వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



**ప్రజాస్వరం ప్రతినిధి, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం పోటెత్తారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులతో ఇతర మొక్కులు చెల్లించుకొని సేవలో తరించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ధర్మ దర్శనంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్



**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ:**

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు సోమవారం అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు తెలుపుకుంటూ వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆది శ్రీనివాస్.. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు, నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాస్వరం ప్రతినిధి, వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య చేతుల మీదుగా అందజేశారు. రూ.1,21,500 విలువగల 5 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు తాడెం శ్రీనివాస్ ఉన్నారు

# ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి

**ఎన్ యూజేఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని**

**ప్రజాస్వరం ప్రతినిధి, వేములవాడ:**

ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, టీ. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మహేష్ , జి. గణేష్, చందు, సురేష్, నరేష్, సంతోష్ సుల్తాన్ శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు. నూతన కమిటీ సభ్యులను పలువురు సన్మానించారు.



# ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూరు నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాస్వరం ప్రతినిధి, తొర్రూర్ టౌన్:**

ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయం లో ఉత్కంట గా ముగిసాయి. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు .ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్ లు బరిలో నిలిచారు.అధ్యక్షులు మచ్చ. 275 బి అశోక్ 94 ఓట్లు వచ్చాయి, ప్రధాన కార్యదర్శి లుగా తల్లాడ హీరాధర్ కు 225 చకిలేలా శోభన్ కు 146,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ కు 228,వల్లపు మధు కు 142 ఓట్లు వచ్చాయని చెప్పారు. 202426 సం కు నూతన పాలకవర్గం అధ్యక్షులు మచ్చ.ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్,సభ్యులు తెలిపారు. ఈఎన్నికల నిర్వహణ కమిటీ కన్వినర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,,తోట శ్రీనివాస్, సంకటాల సోమేశ్వర్, మన్సూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు.



# మానేరు డ్యాం పై బ్రిడ్జి నిర్మాణానికి కృషి





- కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి స్థల పరిశీలన
- బ్రిడ్జి నిర్మాణంతో తగ్గనున్న దూరం

**ప్రజాస్వరం ప్రతినిధి, గన్నేరువరం:**

ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు ఇల్లంతకుంట మండలం చొక్కారావుపల్లి నుంచి ఖాజీపూర్ వరకు వంతెన నిర్మానానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చొక్కారావుపల్లి నుంచి ఖాజీపూర్ వరకు వంతెన నిర్మాణానికి సంబంధించి అంచనాలు తయారు చేయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ప్రతిపాదనలు అందజేస్తామని, ప్రభుత్వపరంగా అనుమతులతోపాటు నిధులు మంజూరు కోసం ప్రయత్నిస్తామన్నారు. అనుమతులు లభించి నిధులు మంజూరు కాగానే వెంటనే పనులు చేపడతామన్నారు. వంతెన నిర్మిస్తే ఈ మార్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, కరీంనగర్ వెళ్లేందుకు 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిటకూరి అనంత రెడ్డి, కార్యదర్శి బొడ్డు సునీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్ , గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, పుల్లెల జగన్ తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా
# చిల్ల నిరంజన్ ఎన్నిక



**ప్రజాస్వరం ప్రతినిధి, దంతాలపల్లి :**

దంతాలపల్లి మండలంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ముఖ్య అతిథి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గుల్ల గట్టు దాసు, పంతం సురేందర్, ప్రధానకార్యదర్శిగా, ఉడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న,కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి,మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు అలాగే జర్నలిస్ట సమస్యలపై నిరంతరం పోరాడుతు,కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఏ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు
# పేదలకు వరం

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**ప్రజాస్వరం ప్రతినిధి, గన్నేరువరం:**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4.51 లక్షలు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహశీల్దార్ నరేందర్, ఎంపిడివో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**విద్యార్థి నాయకులు అరెస్ట్**

**ప్రజాస్వరం ప్రతినిధి, హన్మకొండ:**

హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ప్రభుత్వం సుమారు 100 కోట్లతో నిర్మించిన కళాక్షేత్రంలో, తెలంగాణ కోసం పాటలు పాడి,కళారూపాలను ప్రదర్శించి,తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో పాలుపంచుకున్నటువంటి కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ఈ రోజు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్ ఎస్ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ తెలంగాణ కళా రూపాలను జానపదాలు, ఒగ్గు కథ, బుర్రకథ లాంటి కళారూపాలతో మన తెలంగాణ గొప్పతనాన్ని భారతదేశ వ్యాప్తంగా చాటిచెప్పి, పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కళాకారుల విగ్రహాలను కళాక్షేత్రం లోపల ఏర్పాటు చేయాలని, గత మూడు నెలలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.



కళలకు సంబంధంలేని కళాకారులతో సంబంధం లేనటువంటి వ్యక్తుల పేర్లు, అదేవిధంగా వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అనేది తెలంగాణ కళలను,కళాకారులను అవమానించడమేనని విద్యార్థులు ఆరోపించారు. కాబట్టి వెంటనే కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేసి కళాకారుల యొక్క గొప్పతనాన్ని వాళ్ళ ప్రతిభను భవిష్యత్ తరాలకు తెలియపరిచే విధంగా, కళాక్షేత్రంలో కళాకారుల యొక్క విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హన్మకొండలోని చౌరస్తా నుండి బాలసముద్రం కళాక్షేత్రం వరకు జరిగిన భారీ ర్యాలీలో విద్యార్థులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేశారు. కళాక్షేత్రం వద్ద పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దింతో విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ తరలించారు.తెలంగాణకు సంబంధించినటువంటి గద్దర్, చుక్క సత్తయ్య, మిద్దె రాములు, చిందు ఎల్లమ్మ, సాయి చందు, బెల్లి లలిత, నేరెళ్ళ వేణుమాధవ్, వరంగల్ శంకరన్న, సారంగపాణి మరియు గుస్సాడీ నృత్యంలో ప్రతిభను కనబరిచి పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కనకరాజు వంటి వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారులను,కళాకారుల యొక్క గొప్పతనాన్ని అవమానించే విధంగా, చిన్నచూపు ఇదే చూసే విధంగా ప్రవర్తిస్తే మాత్రం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులను, కవులను, మేధావులను విద్యార్థులందరినీ ఏకం చేసి కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలు పెట్టేంత వరకు ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మరియు తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అదేవిధంగా విద్యార్థి సంఘాల నాయకులు ఠాగూర్,మణితేజ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# సద్వినియోగం తీసుకోవాలి



**ప్రజాస్వరం ప్రతినిధి, సైదాపూర్ :**

రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తాహాశీల్దార్ మంజుల,ఎంపీడీవో యాదగిరి తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెనెక్కేపల్లిలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాహాశీల్దార్ మంజుల,ఎంపీడీఓ యాదగిరి, ఐకెపి ఏపీఎం కుమారస్వామిలు సోమవారం ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ కు 2320రూపాయలు పొందాలని కోరారు.సన్నాలకు రూపాయలు 500బోనస్ ధర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐకేపీ పీఎం కుమారస్వామి,చైర్పర్సన్ పిట్టల శైలజ,వైస్ చైర్మన్ మాలతి, సెంటర్ ఇంచార్జ్ రంజిత్,సీసీలు రమేష్,శ్రీనివాస్,జమున, రాజేశ్వరి,వివో ఏలు రేణిశ్రీ, కనకలక్ష్మీ,అనిత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999